# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
మంగళవారం
15.04.2025

సంపుటి : 15 సంచిక: 216
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## హమ్మయ్య.. చెన్నై గెలిచింది.. లఖ్‌నవూపై విజయం

వరుస పరాజయాలతో సతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు ఓ విజయం సాధించింది. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. చెన్నై కెప్టెన్ ధోనీ (26 నాటౌట్), శివమ్ దూబె (43 నాటౌట్) కీలక పరుగులు చేసి చెన్నైకు విజయాన్ని అందించారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న లఖ్‌నవూ జోరుకు చెన్నై బ్రేకులు వేసింది. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో ఈ రోజు (ఏప్రిల్ 14) లఖ్‌నవూ, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ (CSK vs LSG) జరిగింది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూపై చెన్నై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. వ్యూహం ప్రకారం బౌలింగ్ చేసిన చెన్నై బౌలర్లు లఖ్‌నవూ హార్డ్ హిట్టర్లను కట్టడి చేశారు. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై చెన్నై బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశారు. దీంతో లఖ్‌నవూ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే పంత్ (63) అర్ధశతకం సాధించి జట్టుకు ఫైటింగ్ స్కోరు అందించాడు. మిచెల్ మార్ష్ (30) మరోసారి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఆయుష్ బదోనీ (22), అబ్దుల్ సమద్ (20) కీలక పరుగులు చేశారు. దీంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ ఒక్కో వికెట్ తీశారు.

## సన్ రైజర్స్ బస చేసిన హోటల్ లో అగ్ని ప్రమాదం

- పార్క్ హయత్ ఫస్ట్ ఫ్లోర్ లో మంటలు
- అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- చెక్ అవుట్ చేసి వెళ్లిపోయిన ఎస్ఆర్ హెచ్ టీమ్



**చట్టం , హైదరాబాద్:** సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ బస చేసిన పార్క్ హయత్ హోటల్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. హోటల్ మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సిబ్బంది, అతిథులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమయంలో ఎస్ఆర్‌హెచ్ టీమ్ సభ్యులు హోటల్‌లోనే ఉన్నారు. ప్రమాద విషయం తెలిసి ప్లేయర్లు, సపోర్టింగ్ స్టాఫ్ అక్కడి నుంచి స్పెషల్ బస్సులో వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హోటల్ కు చేరుకుని పొగలను అదుపు చేశారు. మొదటి అంతస్తులో విద్యుత్ వైర్లు కాలడంతోనే ప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 17న వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్ తలపడనుంది. మ్యాచ్ కోసం సన్‌రైజర్స్ టీమ్ సోమవారం సాయంత్రం ముంబైకి బయలు దేరాల్సి ఉంది. కానీ అంతలోనే ఈ ప్రమాదం జరగడంతో కాస్త ముందుగానే ఎస్ఆర్‌హెచ్ టీమ్ చెక్ అవుట్ చేసింది.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకెళ్తున్నాం

- ఆర్థిక, సామాజిక సంస్కరణలను అమలు చేస్తాం
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో నాకు మంచి అనుబంధం ఉన్నది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్స్
- మంచిర్యాల జిల్లాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- మంత్రి పదవిపై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హాట్ కామెంట్స్
- తనకు పదవి రాకుండా ఓ కుటుంబం అడ్డుకుంటోందని ఆరోపణలు



**చట్టం , మంచిర్యాల:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలే ఊపిరిగా రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక సంస్కరణలతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, ఎవరు అడ్డువచ్చినా ఆగే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన పర్యటించారు. ఐబీ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత నిర్మాణంలో ఉన్న మాతా, శిశు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. అనంతరం హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఆర్థిక అసమానతలతో రాష్ట్రాన్ని చిన్నభిన్నం చేసిన కుహనా రాజకీయ పార్టీలు ఇప్పుడు ఆర్థిక రాజకీయ అరాచకత్వాలతో సంక్షోభం సృష్టించేందుకు పన్నాగం పన్నాయని అన్నారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్ట్ ను పూర్తి చేసి అసిఫాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరందిస్తామన్నారు. ఉమ్మడి ఏపీలో వైఎస్ హయాంలో ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కాగా.. బీఆర్ఎస్ పనులను అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. ప్రాజెక్ట్ పనులు తిరిగి మొదలుపెడతామని భట్టి విక్రమార్క తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంపై తనకు ఎంతో మమకారం ఉందన్నారు. తన నియోజకవర్గం మధిరకు ఎంతో ఈ సెగ్మెంట్ కూడా అంతేనన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. మంచిర్యాలలో రూ.300 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నామని, ఇకపై వైద్యం కోసం హైదరాబాద్ వరకు వచ్చే అవసరం ఉండకుండా ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పట్టణం పక్కనున్న రాళ్లవాగు నుంచి గోదావరి పరిసరాలు ముంపుకు గురికాకుండా రూ.260 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రూ.21 వేల కోట్లతో రుణాలు మాఫీ చేశామని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఏడాది లోపు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలనను తీసుకువచ్చామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంచిర్యాలలో ఐటీ పార్కు కు నిధులు కేటాయిస్తామని చెప్పారు. మంచిర్యాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఎమ్మెల్యే బొజ్జు, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, జై బాపు జై భీమ్ సంవిధాన్ కోఆర్డినేటర్ రుద్ర సందీప్, సంతోష్ పాల్గొన్నారు.

**ఓ కుటుంబం నాపై కక్షగట్టింది: ప్రేమ్ సాగర్ రావు**

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలోనే సభలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హాట్ కామెంట్స్ చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కుటుంబం తనపై కక్షగట్టి తన గొంతుకోసే ప్రయత్నం చేస్తున్నారని.. అదే జరిగితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయించిన తరుణంలో తన గొంతు కోసేందుకు ఓ కుటుంబం ప్రయత్నిస్తోందన్నారు. తనకు కాకుండా పార్టీ ఫిరాయింపు, వలస వాదులకు మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి జిల్లా ప్రజల గొంతుకోసినట్లేనని అన్నారు. మంచిర్యాల పోరాటాలగడ్డ అని.. అన్యాయం జరిగితే ఉద్యమిస్తారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల చుట్టూ తిరిగిన వారిని అందలం ఎక్కించవద్దని కోరారు. అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు.

## ఏ స్థానంలో వెళ్లినా.. నా బెస్ట్ ఇస్తా

- రిటైర్డ్ ఔట్ పెద్ద విషయం కాదు
- టీమ్ ప్రయోజనాల కోసమే ఆ నిర్ణయం
- ముంబయి ప్లేయర్ తిలక్ వర్మ



**చట్టం , స్పోర్ట్స్:** ఐపీఎల్ సీజన్ లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మ అదరగొడుతున్నాడు. గత రెండు మ్యాచ్‌ల్లో హాఫ్ సెంచరీలు చేశాడు. అంతకుముందు లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో మాత్రం దూకుడుగా ఆడలేకపోయాడు. 23 బంతుల్లో 25 రన్స్ చేశాడు. తిలక్ ను రిటైర్డ్ ఔట్‌గా పంపి బదులుగా మిచెల్ శాంట్నర్‌ను ఆడించినా ముంబయికి ఓటమి మాత్రం తప్పలేదు. ఆ మ్యాచ్‌లో ముంబయి 12 పరుగుల తేడాతో ఓడింది. ఎన్నోసార్లు ముంబయిని గెలిపించిన తిలక్‌ను రిటైర్డ్ ఔట్‌గా పంపడంపై విమర్శలొచ్చాయి. ఆదివారం ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ 33 బంతుల్లో 59 రన్స్ చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన తిలక్.. లక్నోతో మ్యాచ్‌లో రిటైర్డ్ ఔట్ కావడంపై స్పందించాడు. టీమ్ ప్రయోజనం గురించి ఆ నిర్ణయం తీసుకుని ఉంటారని పేర్కొన్నాడు.

**నా కోచ్, స్టాఫ్ కు ఇదే విషయం చెప్పా..**

రిటైర్డ్ ఔట్ అనేది పెద్ద విషయం కాదని తిలక్ వర్మ పేర్కొన్నాడు. 'టీమ్ ప్రయోజనం కోసం వారు ఆ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకుంటున్నాను. కాబట్టి, సానుకూలంగా తీసుకున్నాను. ప్రతికూలంగా ఆలోచించలేదు. ఈ విషయం గురించి బయటి వ్యక్తులు ఎలా ఆలోచిస్తారనేది కీలకమైనది. నేను మాత్రం దీనిని సానుకూలంగానే తీసుకున్నా. నేను ఎక్కడ బ్యాటింగ్ చేసినా సౌకర్యంగా ఉండాలనుకుంటున్నా. నన్ను ఎక్కడ ఆడించాలనే దాని గురించి చింతించొద్దని కోచ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్‌కు చెప్పా. ఏ స్థానంలో ఆడినా నా బెస్ట్ ఇస్తానని వివరించా' అని తిలక్ వర్మ అన్నాడు. మరోవైపు.. ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శన చేస్తోన్న ముంబయి ఇండియన్స్.. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 12 రన్స్ తేడాతో గెలిచింది. 206 రన్స్ టార్గెట్ చేజింగ్ లో ఢిల్లీ గెలిచేలా కనిపించినా.. ముంబయి బౌలర్లు వరుస వికెట్లు పడగొట్టి ఢిల్లీని 193 రన్స్ కు ఆలౌట్ చేశారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిందే కాంగ్రెస్

- ఎమర్జెన్సీ టైమ్ లో జనం ఎదురుతిరిగి ఆ పార్టీకి బుద్ధి చెప్పారు
- ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత మోదీదే
- అంబేద్కర్ నెట్ వర్క్ పేరుతో 5 ప్రాంతాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాం
- రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతారే తప్ప ఒక్కపేజీ కూడా చదవరు
- కాంగ్రెస్ పార్టీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
- ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు
- బీజేపీ స్టేట్ ఆఫీసులోనూ అంబేద్కర్ జయంతి వేడుకలు
- హాజరైన కేంద్రమంత్రి బండి సంజయ్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**చట్టం , హైదరాబాద్:** కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసి గతంలో ఎమర్జెన్సీ విధించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆనాడు ప్రజలు ఎదురుతిరిగి ఆ పార్టీకి బుద్ధి చెప్పారన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్యతో కలిసి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని రాజ్యాంగం నిలబడింది అంటే అది అంబేద్కర్ గొప్పతనం. అంబేద్కర్ నెట్‌వర్క్ పేరుతో ఆయనకు సంబంధించిన ఐదు ప్రాంతాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాం. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత ప్రధాని మోదీదే. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతారు.. ఒక్క పేజీ కూడా ఆయన చదివిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో ప్రతి కేజీ సన్నబియ్యం వెనుక కేంద్రం ఇచ్చే రూ.37 ఉన్నాయి. కానీ.. కాంగ్రెస్ నేతలు తామే ఇస్తున్నట్లు చెప్పుకొంటున్నారు. 2047 నాటికి అవినీతి రహిత అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడమే మన లక్ష్యం' అని కిషన్‌రెడ్డి అన్నారు. అంతకుముందు నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీసు నుంచి ట్యాంక్ బండ్ వరకు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా.. టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పాల్గొన్నారు.

**చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది: బండి సంజయ్**

కాంగ్రెస్ తీరు ఎట్లుందంటే చంపినోడే సంతాప సభ పెట్టినట్లుగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీసులో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్యతో కలిసి అంబేద్కర్ ఫొటోకు బండి సంజయ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్ అని, ఆయనపై కుట్ర చేసి రెండు సార్లు ఓడించిందే కాంగ్రెస్ అని మండిపడ్డారు. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా అవమానించడమే కాకుండా ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ప్రదానం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఫైర్ అయ్యారు. అలాంటి పార్టీ ఇవాళ అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించాలనడం సిగ్గుచేటని, తక్షణమే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అంబేద్కర్ ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఒక్కపూట తింటూ ఉన్నత చదువు కోసం తన పదేళ్ల జీవితాన్ని బరోడా మహారాజ్ వద్ద పణంగా పెట్టి చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ భిక్షవల్లే ప్రధాని కాగలిగానని మోదీ అన్నారంటే వారి గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ కృషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదేనన్నారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేశామన్నారు. బీజేపీ కృషితోనే అంబేద్కర్‌కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చిందన్నారు. 'అంబేద్కర్ జీవితమే మాకు స్ఫూర్తి.. అంబేద్కర్ స్మారక స్టాంపులు, బిల్లుల విడుదల. పార్లమెంట్ లో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయ మంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే' అని సంజయ్ చెప్పుకొచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితో శక్తివంతమైన సమాజం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ప్రధాని మోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని బండి సంజయ్ కోరారు.

## వక్ఫ్ రూల్స్ ను స్వార్థానికి వాడుకున్నరు

- కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఓటు బ్యాంక్ వైరస్ ను వ్యాప్తి చేసింది
- యూపీఏ హయాంలో ముస్లిం అభ్యర్థులకు 50 శాతం టికెట్లు ఎందుకు రిజర్వ్ చేయలేదు?
- ప్రతిపక్ష పార్టీ తీరుపై మండిపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- కంచ గచ్చిబౌలి భూముల ఇష్యూపై స్పందించిన ప్రధాని
- అడవులపై బుల్డోజర్లు పంపండంలో
- తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు బిజీగా ఉందంటూ విమర్శలు



**చట్టం , చండీగఢ్:** వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్‌స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రధాని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. హర్యానాలోని హిస్సార్ ఎయిర్ పోర్ట్ ను సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ను గుర్తుచేసుకుంటూ.. ఆయన పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని మోదీ మండిపడ్డారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదన్నారు.

**ప్రకృతిని నాశనం చేయడమే వారి పని..**

హైదరాబాద్‌లో హాట్ టాపిక్ గా మారిన కంచ గచ్చిబౌలి భూముల అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక కామెంట్స్ చేశారు. అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందని విమర్శించారు. 'ప్రకృతి నాశనం, వన్యప్రాణులకు హాని'.. ఇదే కాంగ్రెస్ పాలనన్నారు. అటవీ సంపదను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ మర్చిపోయిందని మోదీ మండిపడ్డారు.

## బీజేపీలో ఉంటే కేంద్రమంత్రి పదవి దక్కేది

- సీఎం రేవంత్ ఆహ్వానిస్తేనే కాంగ్రెస్ పార్టీలో చేరా
- మా కుటుంబాన్ని పరోక్షంగా విమర్శించడం మంచి పద్ధతి కాదు
- ప్రేమ్ సాగర్ రావుకు కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి
- అధికార పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం



**చట్టం , మంచిర్యాల:** మంత్రి పదవి అంశం అధికార పార్టీ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మంత్రి పదవిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేసిన కామెంట్స్ కు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కౌంటర్ ఇచ్చారు. సోమవారం మంచిర్యాల జిల్లా జైపూర్ లో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తమ కుటుంబంపై పరోక్షంగా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కాకా కుటుంబం అంటేనే సేవ చేసే కుటుంబం అని చెప్పారు. గత ఎన్నికల్లో కాకా కుటుంబం ద్వారానే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తన ఇంటికొచ్చి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తేనే పార్టీలో చేరానన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు కాకా కుటుంబం నుంచే ఎంపీలుగా గెలిచి సత్తా చాటామని అన్నారు. 'దమ్ము ధైర్యం ఉంటే నాపై పోటీ చేసి గెలవాలని అహంకారంతో బాల్క సుమన్ సవాల్ చేశారు. సవాళ్లను స్వీకరించి కేవలం 22 రోజుల ప్రచారం చేసి బాల్క సుమన్‌ను చిత్తుగా ఓడించాను. బీజేపీలో కేంద్ర మంత్రి అయ్యే అవకాశం ఉన్న కూడా నేను కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యాను. కొందరు పోలీసులను అడ్డుపెట్టుకొని బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. అలాంటి రాజకీయాలు అంటే నాకు అసహ్యం. నియోజకవర్గంలో ఏ నాయకుడు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. నేను వచ్చాక చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక, బియ్యం దందాలకు అడ్డుకట్ట వేశాను. నాయకులు మంచి పనులు చేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుంది. ఆ గుర్తింపే ఎన్నికల్లో గెలుపుకు నాంది అవుతుంది' అని వివేక్ వెంకట స్వామి తెలిపారు.

## తెలంగాణలో అమల్లోకి ఎస్సీ వర్గీకరణ

- జీవో రిలీజ్ చేసిన న్యాయశాఖ
- మూడు గ్రూప్ లుగా ఎస్సీ కులాల విభజన
- జీవో ఫస్ట్ కాపీని సీఎం రేవంత్ కు అందించాం: మంత్రి ఉత్తమ్
- ఇకపై ఉద్యోగ నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలు: మంత్రి దామోదర రాజనర్సింహ



**చట్టం , హైదరాబాద్:** తెలంగాణలో సోమవారం నుంచి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చింది. ఎస్సీ వర్గీకరణ జీవోను న్యాయ శాఖ విడుదల చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు. సెక్రటేరియట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవో విడుదల చేసి మొదటి కాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందించామన్నారు. 'ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారు. కానీ ఏ పార్టీ కూడా దీన్ని ముందుకు తీసుకెళ్లలేదు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక ప్రక్రియను వేగవంతం చేశాం. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాం. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయి.. వాటిని ఎంతో అధ్యయనం చేశాం' అని తెలిపారు. సోమవారం నుంచి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదన్నారు. 'ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. కొన్నివేల విజ్ఞప్తులు అందుకుని అధ్యయనం చేశాం. విద్య, ఉద్యోగాల్లో ఇకపై ఇచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుంది. ఇవాల్టి నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం' అని రాజనర్సింహ తెలిపారు.

**ఏప్రిల్ 8న బిల్లును ఆమోదించిన గవర్నర్..**

ఏప్రిల్ 8న ఎస్సీ వర్గీకరణ బిల్లును గవర్నర్ ఆమోదించారు. మూడు గ్రూపులుగా 56 ఎస్సీ కులాల విభజన జరిగింది. గ్రూప్‌ఏలో ఉన్నవారికి ఒక శాతం రిజర్వేషన్ వర్తింపు, గ్రూప్‌బీలో ఉన్నవారికి 9 శాతం రిజర్వేషన్లు, గ్రూప్‌సీలో ఉన్నవారికి 5 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని నోటిఫికేషన్ తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఈ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. 59 ఎస్సీ కులాలు, ఉప కులాలకు 15 శాతం రిజర్వేషన్లను సిఫారసు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఘనంగా నిర్వహించిన బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ శ్లోకంతో 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగ రూపకర్త ఇచ్చిన హక్కులను చూపిన బాటలో నడుద్దాం భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఆయన చేసిన త్యాగాలను గుర్తించుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గైని సాయిలు, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోగిడి కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ శ్రీను, రెంజల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గు వెంకటి, ఆసాని అనిల్, సాయ గౌడ్, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, చందూర్ సంతోష్, డీలర్ ప్రభాకర్, ఆనంద్, జాకీర్, లైబ్రరీ సాయిలు, ఎల్పీ పోచయ్య, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, ప్రవీణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చేసిన సేవలను దేశం ఎప్పటికి మర్చిపోదు



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహాజ్ఞాని, గొప్ప సంఘ సంస్కర్త అయిన డా. బీఆర్ అంబేద్కర్ మన దేశానికి రాజ్యాంగాన్ని అందించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని" కొనియాడారు. "నేటి యువత ఆయన ఆశయాలను, జీవిత మార్గదర్శకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని, విద్య ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకొని, సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని" పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆయన చేసిన సేవలను యావత్ భారతదేశం ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో AR DSP వీరేష్, DSB ఇన్స్పెక్టర్ DVP రాజు, RI లు దేవిడ్ విజయ్, అంజాత్ పాషా, ఇతర పోలీసు అధికారులు, పరిపాలనా సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు. వారందరూ కూడా డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, తమ గౌరవపూర్వక నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆలోచన విధానాలను కొనసాగించాలి



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రపంచ ఆరాధ్య దైవం, భారతరత్న డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా వేములవాడ శాసనసభ సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి సంగీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి వచ్చిన బడుగు బలహీనవర్గాల ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తితో మనమందరం ఐక్యమత్యంగా ఉండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సంగీత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు లింగంపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి



**చట్టం, బోధన్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖాజపూర్ గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అనిల్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ తదితరులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆ మహనీయుడి ఆశయ సాధనలో భాగంగా నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయ సాధికారత లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్, విఠల్, బీం రావ్, సయ్యాజీ, విద్యభూషన్, సంభాజీ, నితిన్, మారుతి, సయ్యజి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కి భారత రత్న ఇచ్చిన ఘనత బిజేపిదే



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు బాలరాజు పల్లి వెంకటం పల్లి గ్రామాలలో బీజేపీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని పౌరులందరికీ సమానత్వం, సమన్యాయం అందించాలని మహోన్నతమైన ఆశయంతో భావి భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను వేములవాడ రూరల్ మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినోత్సవాల్లో భాగంగా నిన్నటి రోజున భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమంలో నిర్వహించుకొని ఈరోజు వారి విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత కంకణ బద్ధులై నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ ని రెండు పర్యాయాలు లోక్సభ ఎలక్షన్ లో ఓడించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చింది బిజెపి ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ జక్కుల తిరుపతి, మాజీ ఎంపీపీ బండ మల్లేశం, మాజీ ఉపసర్పంచ్లు తిరుపతి, మధు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఓడాట్‌పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి గోసంగి సంఘం యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడాట్‌పల్లి ఓడేటమ్మా దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ బడుగు సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి గ్రామంలో జరుపుకోవడం సంతోషమని అన్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో కూడా అంబేద్కర్ వైపు చూస్తుందని అన్నారు. ఇవాళ రాజ్యాంగ ఫలాలు దక్కుతున్నాయి అంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మే అని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలోనే నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోసంగి సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి, కా"జార్జ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మార్నింగ్ వాక్

- **సామాజిక న్యాయం, యువజన చైతన్యానికి ఘన నివాళి**




**చట్టం ఆర్మూర్:** ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 134వ జయంతి, పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా పి.డి.ఎస్.యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం చౌరస్తా నుండి మామిడిపల్లి భగత్ సింగ్, అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆలోచనలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్, మాట్లాడుతు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గదర్శకుడిగా, రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వానికి అవినాభావంగా నిలిచిన వ్యక్తి, ఈ దేశానికి ఒక అద్భుతమైన ఆత్మవిశ్వాసాన్ని అందించారన్నారు. ఆయన చూపిన మార్గం విద్య, సంఘటిత, ఉద్యమం, యువతకు మార్గదర్శిగా నిలుస్తుందని తెలిపారు. ఇక ఉస్మానియా ధ్రువతార, హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఒకవైపు ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్లను విద్యకు దూరం చేస్తున్న పరిస్థితుల్లో వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు. మరోవైపు మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళల పై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా బిగి పిడికిలి బిగించి పోరాడిన విప్లవ, విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలబడ్డారని అన్నారు. సమసమాజ స్థాపన లక్ష్యంగా ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు జార్జి రెడ్డిని హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై విద్యార్థులు పోరాడాలని, అయన 53వ అమరత్వాన్ని స్మరించుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న విధానాన్ని తిప్పికొట్టాలని, ప్రధానంగా కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ ముసాయిదా తీసుకొచ్చి విద్యను మొత్తం ప్రైవేటీకరణ, కార్పొరేట్కరుణ, కాషాయీకరణ చేస్తుందని వారు మండిపడ్డారు. ఇక రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 15% నిధులు ఇస్తున్న అని చెప్పి కేవలం 7.7 శాతం మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కామ్రేడ్ జార్జి రెడ్డి, వాళ్ల పోరాట స్ఫూర్తిని తీసుకోని విద్యార్థులు ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు, ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ, ఆర్మూర్ డివిజన్ ఉపాధ్యక్షులు హుస్సేన్, నాయకులు రాహుల్, సాయి, పవన్, గణేష్, మనోజ్, 50 పైగా విద్యార్థులు పాలుగొన్నారు.

## రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ : స్పీకర్



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలోని విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ...రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, భారత రత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంతో పాటుగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మార్పుకు కారణమైన బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబా పూలే, అంబేద్కర్ లు జన్మించింది ఎప్రిల్ నెలలోనే అని గుర్తు చేశారు. అంబేద్కర్ సమాజాన్ని కదిలించాడు. సమాజంతో పాటు రాజ్యమే కదిలింది. అంబేద్కర్ రాజ్యాంగమై నిలిచాడు. స్వాతంత్ర్య భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. దాంతోపాటు, దేశానికి రాజ్యాంగ రచన బాధ్యతలను ఆయనకు మన తొలి ప్రధాని నెహ్రూ అప్పగించారు. భారత రాజ్యాంగ పరిషత్ నియమించిన రాజ్యాంగ సంఘానికి అంబేద్కర్ ను అధ్యక్షునిగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం బిక్ష గాంధీది అయితే, పరిపాలన సజావుగా జరగడానికి, దేశ పౌరులు శాంతి పూర్వకంగా బతకడానికి అవసరమైన రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ అని, సుపరిపాలన జరిగి పేదలకు, అన్ని కులాలు, మతాలకు న్యాయం జరగాలనే సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడి డబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధిష్టానం మేరకు కోరుట్ల పట్టణ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోద్నాల రామారావు మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, సామాజిక సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడిగా, బహుముక ప్రజాశీలిగా ఎదిగి భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజాస్వామ్య చట్టాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని ఆయనకి భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడం చాలా సంతోషకరం అని ఇకపై సమాజం ఆయన చూపిన బాటలో ముందుకెళ్లి దేశ అభ్యున్నతి జరగాలని తెలియజేశారు. అలాగే యువనాయకులు సాయికృష్ణ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ తన జీవితాంతం కుల ఆధారిత వివక్షను అంతం చేయడానికి కృషి చేశారని, పేద అణగారిన వర్గాల అభ్యున్నతికోసంఅహర్నిశలు కృషిచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారాని తెలిపారు. అలాగే భావిభారత నిర్మాణానికి డాక్టర్ అంబేద్కర్ సూచనలు ఆవలంభించాలని నేటి యువత, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు విజయ్, సురేష్, అనిల్, రంజిత్, శశి, ప్రశాంత్, అరవింద్, సంపత్, జగదీశ్, సురేష్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** భారత రాజ్యాంగ శిల్పి, మహానాయకుడు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతిని కామారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి చందర్ నాయక్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్, రజిత జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి , దయానంద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్, వీణ రెవెన్యూ డివిజనల్ అధికారి కామారెడ్డి ,వివిధ దళిత ,బహున సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటించి. డాక్టర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన జీవితం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు సభలో ప్రసంగాల ద్వారా వివరించబడ్డాయి. చందర్ నాయక్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ గారి చూపిన మార్గం మనందరికీ ఆదర్శంగా ఉండాలి. ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు కల్పించాలన్న ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మనమందరం కలసి పనిచేయాలి" అని పేర్కొన్నారు. అదేవిధంగా, విద్యార్థులు అంబేద్కర్ స్టడీ సర్కిల్, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లను వినియోగించుకొని తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని,అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, రాజీవ్ యువ వికాసం వంటి ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, "అంబేద్కర్ గ్రంథాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నము అని తెలియచేశారు. పుస్తకాలు, విజ్ఞానం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడమే ఆయన ధ్యేయం" అని తెలియజేశారు. ఈ కార్యమంలో దళిత, బహుజన సంఘాల నాయకులు,సభ్యులు,ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయటం జరిగింది.

## బాబా సాహెబ్ ఓటు హక్కు వల్లే నేను ఎమ్మెల్యే అయ్యా



**చట్టం బోథ్ :** డా. బాబా సాహెబ్ అంబెద్కర్ 134వ జయంతి సందర్భంగా బోథ్ పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబెద్కర్ గారి విగ్రహానికి గజ మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల్ ను సంఘ సభ్యులతో కలిసి సంభోదించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం బోథ్ పట్టణంలో మంజూరు చేసిన అంబెద్కర్ సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబెద్కర్ ఆనాడు రాజ్యాంగం రాసి పౌరులకు ఓటు హక్కు కల్పించకపోయి ఉంటే తాను ఎమ్మెల్యే అయ్యే వాడిని కాదని అన్నారు. అందరికి సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగం రాసిన గొప్ప నాయకులు డా. బాబా సాహెబ్ అంబెద్కర్ గారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి..




**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించి అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు పూర్వ ప్రముఖులు అంబేద్కర్ సంఘం నాయకులు యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నల్లోల సాయిలు సెక్రెటరీ మన్నే అనిల్ కుమార్ కార్యవర్గ సభ్యులు మరియు పట్లోళ్లదేవేందర్ రెడ్డి మన్నె విట్టల్ జిపి స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు సెక్రెటరీ సాయికుమార్ మాజీ ఉపసర్పంచ్ మమ్మాయి కాశీరాం కాపర్తి శివరాజు సార్ మామ్మాయి లక్ష్మణ్ సయ్యద్ మంజూర్ కల్లూరి రాజారాంమన్నె నాగభూషణం డాక్టర్ సాయిలు మన్నే చిన్న సాయిలు బేగరి వెంకటరత్నం గడ్డమీది నాగరాజ్ ఐకెపి సాయిలు దంతులవినయ్ దొంతులరాజకుమార్ దొంతులనరేష్ చిన్న గంగారంగడ్డమీదిబుజ్జన్నపోతురాజులింగం కమ్మరి నర్సింలు కొత్తపల్లి సాయిలు నల్లోలభాస్కర్ మన్నెచిన్న విట్టల్ (ఎస్బిఐ) తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన పోచారం, కాసుల...



**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ మహనీయుని విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ యువత అంబేద్కర్ బాటలో నడవాలని ప్రతి ఒక్కరికి అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు, అనంతరం పాత బాన్సువాడ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా బైక్ ర్యాలీలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, Dr అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## పడాలపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ మున్సిపాలిటీ పడాలపల్లిలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు కానుకుంట బాబు, ఉపాధ్యక్షులు నిరంజన్ దాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్ గౌడ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు రాజ్యాంగ పరమైన హక్కులు పొందుతున్నామని స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామని అన్నారు. సామాన్య వ్యక్తులు కూడా రాజ్యాంగ పదవులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని, ఈరోజు మహిళలు, కార్మికులు, కర్షకులకు తమ హక్కులు పొందుతున్నారంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్ అనే విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమాన బీసీ నాయకులు మట్టెల ఆంజనేయులు, గండి మల్లేష్, లంబ వెంకటేష్, బొంది మహేష్, లంబరాజు, బొంది రంజిత్ కుమార్, బొంది మల్లికార్జున్, లంబరాజు, వి నరేష్, ఎల్ ప్రదీప్, కే కిరణ్, వి మహేష్, ఈ స్వామి, ఎం నాగరాజు, ఎల్ ప్రదీప్, అదేవిధంగా అంబేద్కర్ సంఘం సభ్యులు నీరుడి రాజు, కానుకుంట సురేష్, కానుకుంట సుదర్శన్, ముఖద్దం హేమాద్రి, ముఖద్గం సుధాకర్, ముఖద్దం నర్సింగరావు, మాసాయిపేట శ్రీనివాస్, కానుకుంట నవీన్, నీరుడి బెన్నీ, కనుకుంట వంశీ, దప్పు బిక్షపతి, దప్పు స్వామి, ముంద్రాతి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు బిల్లులు పంపిణీ...



**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం లో బాన్సువాడ నియోజక వర్గం లోని 75 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) లబ్ధిదారులకు రూ 20,38,500 / ల చెక్కులను, మరియు బొర్లం క్యాంప్, బీడీ వర్కర్స్ కాలనీ లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోసం తని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడమే కాకుండా వారికి ఏ అవసరాలు ఉన్నా తీర్చే బాధ్యత నాదేనని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎల్లప్పుడూ కోరుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్, మండల ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్134వ జయంతి సందర్భంగా అన్నదానం



**చట్టం నవీపేట్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో సోమవారం జై భీమ్ సంఘం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సంఘం యూత్ సభ్యులు, సెక్రటరీ అఖిల్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సిహెచ్ ప్రవీణ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ ద్యాగసరిన్, భీమారెడ్డి, సతీష్, శ్యామ్, రాజు, భోజన్న, రఘు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం రోజు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ ఇమ్యూనికేషన్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణానికి, సమసమాజ స్థాపనకు అంబేద్కర్ ఆలోచనా విధానమే మార్గమని ప్రభుత్వాలు, రాజ్యాంగ అమలులో ఆ మహనీయుని ఆశయాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని వర్గాల అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు. కుల, మత, లింగ బేదాలతో సమాజంలో చీలికలు ఏర్పడడం బాధాకరమన్నారు. అవన్నీ లేని విశాల దృక్పథంతో సమసమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆలోచనల కనుగుణమైన చట్టాలు చేసి వాటిని అమలు చేయాలని కోరారు. పేదలకు విద్యా, వైద్య సౌకర్యాలు మరింతగా అభివృద్ధి జరగాలని అపుడే అంబేద్కర్ ఆశయాలకు సార్ధకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ రమేష్, ఆర్అండ్బి ఈ ఈ అంజయ్య, డిప్యూటి ఈ ఈ ఇరిగేషన్ గణేష్, ఆలూర్ ఎంపీడీవో గంగాధర్, హెచ్ ఇ ఓ హెల్త్ డిపార్ట్మెంట్ సాయి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఫార్మసిస్ట్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చట్టం రామగుండం కమిషనరేట్:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన సీపీ



**చట్టం రామగుండం కమిషనరేట్:** మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలో పలు శంకుస్థాపన కార్యక్రమాలు, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో ఏర్పాటు బహిరంగ సభలో పాల్గొనేందుకు మంచిర్యాల కలెక్టరేట్ లోని హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ లో చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేశారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న హోంగార్డ్ కి సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**చట్టం రామగుండం కమిషనరేట్:** పోలీస్ శాఖలో గత 41 సం,, లుగా హోం గార్డ్ గా హెచ్జి నెం. 130, జి. రాజలింగు,, బెల్లం పల్లి సబ్ యూనిట్ నందు విధులు నిర్వహించడం జరిగింది. ఇట్టి హోంగార్డ్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమీషనర్ కార్యాలయంలో పూలమాల వేసి, శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఆర్ఐ హోం గార్డ్స్ వామన మూర్తి ఉన్నారు.

## నిజామాబాదు లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చట్టం రామగుండం కమిషనరేట్:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిజామాబాదు లో ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్స్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ నేషనల్ డైరెక్టర్ డా " ఉల్లెంగా నాగరాజు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని ఏ. జె. సి హెచ్. ఆర్. డబ్ల్యూ. ఎస్. పి. సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా " ఉల్లెంగా నాగరాజు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని డా " ఉల్లెంగా నాగరాజు పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కే విజయభాస్కర్ రెడ్డి......



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కే విజయభాస్కర్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగ వికసించడంలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కే విజయ్ భాస్కర్ రెడ్డి . తో పాటు బిచ్కుంద మండల ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ నరహరి గంగాధర్, బిచ్కుంద మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాళోజీ విఠల్ రావు , వీర్రాజు గారు, ఖాత్గావ్ మాజీ సర్పంచ్ జీవన్ జుక్కల్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దర్పల్ శేఖర్, రిజ్వాన్ , నిహల్ అలీ, ముతాహిర్ పాల్గొన్నారు.

## నిశ్చితార్థం వేడుకకు ఎమ్మెల్యే హాజరు



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండలం లోని కోపరేటివ్ ఫంక్షన్ హాల్ లో భైంసా మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త సోలాంకే భీమ్రావు పటేల్ కుమార్తె తాజా మాజీ జెడ్పిటిసి భైంసా దీప నిశ్చితార్థం ఉండగా స్థానిక ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ హాజరై దీప వంశీ దంపతులను తమ దివ్య ఆశీస్సులను అందించి నిండు నూరేళ్లు సుఖశాంతులతో తమ దాంపత్య జీవితంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా దేవుడు మంచిగా చూసుకోవాలని ఆశీర్వచనం అందించారు. వీరి వెంట బాసర మాజీ జెడ్పిటిసి రమేష్, పండిత్ రావు, విజయ్, రాజేష్ బాబు జాదవ్ విశ్వనాథ్ పటేల్ భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారుల భద్రతపై ప్రశ్నార్థక చిహ్నం

- **షాద్నగర్ బస్టాండ్‌లో బైక్ చోరీ ఘటన**
- **వాహనాలు చోరీకి గురవుతున్నా అధికారులు మౌనమే**
- **డిపో మేనేజర్ స్పందన: ఈ నెలలో పార్కింగ్ పునరుద్ధరణ**



**చట్టం, షాద్ నగర్:** షాద్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఓ ద్విచక్ర వాహనం చోరీకి గురవడంతో ఈ సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారింది.దేవునిపల్లి గ్రామానికి చెందిన సతీష్ గౌడ్ అనే యువకుడు తన బైక్‌ను బస్టాండ్ వద్ద పార్క్ చేసి మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో తిరిగొచ్చిన సమయంలో, బైక్ కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యాడు. వెంటనే షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పార్కింగ్ ఉండదు, భద్రత ఉండదు... మన వాహనాలు భరోసా లేకుండా పోతుందని అంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పార్కింగ్ స్థానాన్ని ఎందుకు ఎత్తివేశారో, తిరిగి ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో అధికారులు చెప్పకపోవడంతో వాహనదారులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు.ముఖ్యంగా బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు తమ వాహనాలను ఎక్కడ ఉంచాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ ఏర్పాట్లు లేకపోవడంతో, వాహనాలు అజ్ఞాత ప్రదేశాల్లో ఉంచాల్సి వస్తుండటంతో చోరీలకు అవకాశం పెరిగిందని వాదిస్తున్నారు.ఇప్పటికే పలు బైక్‌లు చోరీకి గురైయ్యాయని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదయ్యాయని సమాచారం. అయినా సంబంధిత అధికారులు ఈ విషయంలో మౌనమే వహిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. పార్కింగ్ ఏర్పాట్లను వెంటనే పునరుద్ధరించాలని అంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**షాద్ నగర్ డిపో మేనేజర్ వివరణ**

గతంలో కూడా అనేక వాహనాలు చోరీకి గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని, టెండర్లు గడువు పూర్తి కావడంతో పార్కింగ్ సమస్య తలెత్తిందని పేర్కొంది. అదేవిధంగా ఈ నెలలో పార్కింగ్ పునరుద్ధరణ కోసం చర్యలు చేపడుతున్నామని చట్టం రిపోర్టర్ కు వివరణ ఇచ్చారు.భద్రతపరంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బీఎస్పీ అధికారంలోకి వస్తేనే దళిత, మైనారిటీలకు రక్షణ

- **అగ్రవర్ణ అధికారానికి పనిచేసే దళారీ శక్తులను వెరేయాలి**
- **బీఎస్పీనే అంబేద్కర్ ఆశయాలకు వేదిక రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ వ్యాఖ్యలు**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలంటే బహుజనులు అధికారంలోకి రావాల్సిందేనని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. షాద్నగర్ నియోజకవర్గంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన 134వ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాలకు ప్రతీకగా బీఎస్పీ పార్టీ ఏర్పడింది. బహుజనులకు నాయకత్వం, ఆత్మగౌరవంతో కూడిన అధికారం అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. దళితులు, మత మైనార్టీలు, బీసీలకు సమాన ప్రతినిధ్యం కల్పించడమే మా ధ్యేయం అని అన్నారు.అంబేద్కర్ పేరును ముద్రించుకుని అగ్రవర్ణాల అధికారాన్ని కాపాడే దళారీ శక్తులను ఏరిపారేయాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను అరికట్టాలంటే బహుజన సమాజ పార్టీయే ప్రత్యామ్నాయమని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వారసత్వ రాజకీయాలతో బహుజనులను మోసం చేస్తున్నాయని విమర్శించారు.అంబేద్కర్, పూలే వాదులు, బీసీ, మైనారిటీ సంఘాలు బీఎస్పీతో కలసి పోరాటం సాగించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు మాత్రమే అంబేద్కర్ గారికి నిజమైన ఘన నివాళి అర్పించినవారమవుతామన్నారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ సమన్వయం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ గుండేటి నర్సింలు, ఉపాధ్యక్షుడు మణుగూరు రాంప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ కొండేటి మహేందర్, మండల అధ్యక్షులు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలను ఓడించడమే అంబేడ్కర్ కు నిజమైన నివాళి



**చట్టం ఆర్మూర్:** సమాజంలోని అన్ని వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్. అయితే వర్తమానంలో కుల వివక్షత, హిందు ముస్లిం అనే మత విద్వేషం పెంచుతున్న రాజకీయాల నుంచి యువత జాగ్రతగా ఉండాలని, పూలే అంబేద్కర్ల స్ఫూర్తితో వాటిని ఓడించడమే మహనీయులకు నిజమైన నివాళి అంటూ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంగుళి మాలజీ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీంరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక సామాజిక వర్గం కోసం మాత్రమే పోరాడలేదు, సమస్త భారతీయ సమాజానికి అన్ని రంగాల్లో సమానత్వం, అందరికి సమ న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడారు. అనంతరం నిర్వాహకులు అందరికి మిఠాయిలు పంచారు. ఈ ఉత్సవంలో జాంబవ చమార్, సిరికొండ అనంతరావు, గంగాధర్, కవి రాజా, అరె అరుణ్, బండి సదానందం, బండి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గన్ను కన్నా పెన్ను బలమైనది: మెతుకు ఆనంద్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై భీమ్ అనే పదం కేవలం ఎస్సీలకు సంబంధించిన పదం అనుకునే వాళ్ళు ఇప్పటికి చాలామంది ఉన్నారని, జై భీమ్ అనేది ఎస్సీలకు సంబంధించిన పదం కాదు జై అంటే విజయానికి సూచిక, భీమ్ అనే పదం బలానికి సూచిక అన్నారు. మహాభారతంలో కూడా భీముని బలానికి ప్రతీకగా భీమ్ అనే పదాన్ని వాడడం జరిగిందన్నారు. మహాభారతంలో భీముడు భుజబలంతో యుద్ధం చేస్తే మన సమాజంలో అంబేద్కర్ బుద్ధిబలంతో యుద్ధం చేశారన్నారు. భీముడు గద తో (ఆయుధంతో) యుద్ధం చేస్తే, అంబేద్కర్ పెన్ను తో యుద్ధం చేశారన్నారు. భీముడు కురుక్షేత్రంలో యుద్ధం చేస్తే అంబేద్కర్ ధర్మ యుద్ధం చేశారన్నారు. భుజబలం, బుద్ధి బలం యొక్క కలయికనే జై భీమ్ గా పరిగణిస్తామన్నారు. భుజబలం మరియు బుద్ధిబలం రెండు పొందాలనే ఉద్దేశంతో జై భీమ్ అనే నినాదాన్ని ఉపయోగించడం జరుగుతుంది. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే విషయాన్ని మనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : డిఆర్ఓ



**చట్టం మెదక్ ప్రతినిధి :** విద్యను అందరికీ చేరువ చేయడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఆదర్శప్రాయమైనదని డిఆర్ఓ భుజంగారావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, ఏ ఎస్ పి మహేందర్, డిఎంహెచ్వో శ్రీరామ్, మెప్మా పీడీ ఇందిరా, టీఎన్జీవోస్ అధ్యక్షుడు దొంతి నరేందర్, సెక్రెటరీ రాజ్ కుమార్, కుల సంఘ నాయకులతో కలిసి డిఆర్ఓ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ గర్వంగా ఉందని, సామాజిక సమానత్వం, మానవ హక్కులు మరియు ఆయన పోరాటం చేశారని, అందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను కాపాడుకుందాం. అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన జాతీయ పసుపు బోర్డు చైర్మన్



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్న పార్టీ ఏదైనా ఉన్నదంటే అది భారతీయ జనతా పార్టీ అన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ ఘనమైన నివాళులు అర్పించిన పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి అన్నారు. ఆయనకు సంబంధించిన ఆయన నడయాడిన ఐదు ప్రదేశాలను ప్రపంచవ్యాప్తంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దిన ఘనత బిజెపి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం రోజు సిపిఎం పార్టీ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు అన్నారు. అయన ఆలోచన, ఆచరణ ఆదర్శనీయం, అనుసరణీయం ప్రపంచం అయన సుట్టు తిరుగుతుంది ప్రపంచ వ్యాపితంగా నేటికీ పదిలక్షల పైబడి అయన విగ్రహాలు పెట్టారన్నారు. సమానత్వం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కుతాడే ఎల్లయ్య, నాయకులు కుల్దీప్ శర్మ, భామండ్ల రవి నవీద్ భాయ్, దండు శంకర్, రఫిక్ ఖాన్, లింబాద్రి, సురేష్, రమేష్,, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు ....



**చట్టం బిచ్కుంద :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ అప్ప బిచ్కుంద మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారు ఎనలేని కృషి చేశారన్నారు.. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ గారి స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, తుకారం ,బొగుడ మీద సాయిలు, సీమ గంగారం, ఓం ప్రకాష్‌సాయిని అశోక్ , ఖలీల్ , గౌస్ సైట్ , మాజీ జెడ్పిటిసి నాగనాథ్ , నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**చట్టం జుక్కల్:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మద్నూర్ మండల కేంద్రంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారు ఎనలేని కృషి చేశారన్నారు.. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ గారి స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు ఈ కార్యక్రమంలో మద్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర సాయిలు, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞా కుమార్, తుకారాం, మాజీ ఎంపిటిసి కుశాల్, హనుమాన్లు స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్, మిర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మద్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు హనుమంత్ యాదవ్, అమూల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక బ్రోచర్ల విడుదల



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20వ తారీకు వరకు జరగబోవు అగ్నిమాపక వారోత్సవాలో బాగంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులు బ్రొచర్ లను నిర్మల్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థము ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు వారు నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణ కొరకు ఆసుపత్రులలో సినిమా థియేటర్లు గ్యాస్ గోడౌన్స్ వివిధ పరిశ్రమలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో వివిధ పబ్లిక్ ప్లేసెస్ లో అపార్ట్మెంట్లలో నివసించే ప్రజలకు వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లలో పనిచేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా నివారణ చర్యలు చేపట్టాలో అగ్ని మాపక సిబ్బంది వివరిస్తారు. ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీ డి ప్రభాకర్, నిర్మల్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి రాజలింగం, సిబ్బంది అజయ్ కుమార్, సునీల్ హుస్సేన్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డిజిటల్ బలం ...ప్రారంభమైన "భూభారతి" పోర్టల్

- వెలజర్ల క్లస్టర్ రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్
- భూమి హక్కులకు భరోసా...భూభారతితో కొత్త డిజిటల్ అధ్యాయం



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన "భూభారతి" పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫరూక్‌నగర్ మండలం వెలజర్ల క్లస్టర్ రైతు వేదిక లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...భూమి సంబంధిత డేటా పారదర్శకంగా ఉండేందుకు, ప్రతి రైతు హక్కులు భద్రంగా ఉండేందుకు ఈ భూభారతి పోర్టల్ ను రూపొందించాం. భవిష్యత్తులో భూ వివాదాలు, నకిలీ పత్రాలు, అనవసర లావాదేవీలకు ఈ పోర్టల్ అడ్డుకట్ట వేస్తుంది. గ్రామస్థాయి నుంచి భూ వివరాలు సులభంగా పొందగలిగే విధంగా దీనిని అభివృద్ధి చేశాంఅని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు భూభారతి పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులు పలు ప్రశ్నలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా స్పందిస్తూ, త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో డిజిటల్ వ్యవస్థల ఆధారంగా రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా నూతన విధానాలు తీసుకురాబోతున్నామని తెలిపారు.వెలజర్ల రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమం, రైతు సంబంధిత సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, నాయకులు మహ్మద్ ఇబ్రహీం, మండల ఏపీఎం నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, రైతులు హాజరయ్యారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన విధులగుండ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జై భీమ్ నినాదాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందినవాడు కాదని అంబేద్కర్ అందరివాడు అని వారు అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అభివృద్ధిలో వెనుకవడ్డ దేశంలోని బడుగు బలహీన వర్గాలు తమ జీవితాలు నిలదొక్కుకున్నారని అన్నారు. ఇప్పుడు అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పుకోవడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహదాత మాజీ ఎంపిటిసి గండిగారి వెంకటి, స్టేజ్ నిర్మాణ దాత మహమ్మద్ సాజిత్ ఖాన్, అంబేద్కర్ సంఘం కు ఉచితంగా స్థల వితరణ చౌదరిలకు అంబేద్కర్ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జై భీమ్ కెక్ కట్ చేసి పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంబేద్కర్ సంఘం నాయకులు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కి మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ ఘనంగా నివాళులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ కు శ్రద్ధాంజలి గటించి ఆయన పేదవారికి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు అయన ఒక ఆలోచన, సమానత్వం, న్యాయం, విద్యా వంటి మూల్యాలను ఆయన అందించారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం మనకు మార్గదర్శకం, మైనారిటీల హక్కులకోసం, ప్రతి పేదవాడి గొంతుకగా నిలబడేందుకు మనం ప్రతినిత్యం కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ స్టేటవర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్, ఏపిజె అధ్యక్షులు మహమ్మద్ నాసిర్, మీనా ముస్జీద్, అధ్యక్షులు భారీ, రియాజ్, అద్నాన్, షకీల్, నజీబ్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చట్టం, శంషాబాద్:** భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిస్మాట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ అందరివాడని, అట్టడుగు వర్గ,నిమ్న జాతుల అభివృద్ధి తన ధ్యేయమని, తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారతరత్న అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి, భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావిగా చరిత్రలో నిలిచాడు అన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు యువత పయనించి గొప్పవారుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ జిల్లా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సత్యం, రవీందర్ రెడ్డి ,సికిందర్, వెంకటేష్, ఎజాస్ అలీ, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



**చట్టం, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీఎన్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరేందర్ మహారాజ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం, ప్రచండ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత విలువైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అందించారన్నారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని నిరూపించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం విముక్తి కోసం ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. అంబేద్కర్ కృషి, ఆయన పోరాటాల ఫలితంగానే అసమానతలు లేకుండా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన బాటలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

## భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి ..ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. చీకట్లో ఉన్న వారికి వెలుగు చూపిన మహనీయుడు అంబేద్కర్ ప్రపంచంలోని గొప్ప విశ్వవిద్యాలయాల్లో ఆయన చదువుకున్నారు తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశ ప్రజల కోసం, అట్టడుగు వర్గాల కోసం ఉపయోగించారు దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారు మహిళలకు కార్మికులకు దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగు నింపిండు అందరం సమాన హక్కులు పొందుతున్నామంటే దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణం చదవండి, బోధించండి, సమీకరించండి, పోరాడండి అనే మంత్రాన్ని చెప్పిండు దాన్ని ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత అందరి మీద ఉంది చదువు లేకుంటే జీవితం లేదు. వివక్ష పై పోరాటం చేయాలని అంబేద్కర్ చెప్పారు అంబేద్కర్ జయంతి అంటే పూల మాలలు వేయడం కాదు, వారి ఆశయాలను కొనసాగించాలి అంబేద్కర్ సిద్ధాంతాలు పాటించడమే నిజమైన నివాళి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపింది మెజార్టీ అనే పదాన్ని తొలగించి ఆర్టికల్ 3 నీ రూపొందించారు లేదంటే మేము 119 మంది, ఏపీ ఎమ్మెల్యేలు 175 ఉన్నందుకు తెలంగాణ ఎప్పటికీ రాకపోవు ముందు చూపుతో ఆలోచించి రాసారు అందువల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అంబేద్కర్ అందరివాడు కానీ తెలంగాణకు మరింత దగ్గరి వాడు అందుకే కేసీఆర్ సచివాలయానికి అంబేద్కర్ సచివాలయంగా పేరు పెట్టారు దేశంలో ఏ సచివాలయం కూడా అంబేద్కర్ పేరు లేదు, మన తెలంగాణలో మాత్రమే ఉంది ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కూడా కేసీఆర్ ఏర్పాటు చేశారనీ మచ్చ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోనమల సువర్ణ లక్ష్మి రాములు, జక్కుల రాజు, గుడి కందుల నరేష్, బత్తుల ఆకాష్, పేర్క నాగరాజు, సందులపురం రాజు, తూముల శ్రీను, సయీద్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి సోమవారం రోజు భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు, కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, ముస్లిం నాయకులు, బీసీ సంఘాల నేతలు, పోలీస్ ఉన్నత అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్, పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యంగాల కంటే ఎంతో గొప్పది దృఢమైనది లిఖిత రాజ్యాంగం అన్నారు. ప్రపంచంలో ఇలా ఎక్కడ లేదన్నారు. పేద, ధనిక, ఎక్కువ తక్కువ వారు, అనే తేడా లేదన్నారు. అతి సామాన్యుడికి గొప్పోల్లైన అంబానీ, ఆథాని ఆదినేతలకు కూడా సమాన న్యాయమే ఉంటుంది అదే మన అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం అన్నారు. ప్రతి వ్యక్తికి రాజ్యాంగం నుండి రక్షణ ఉంది, ప్రతి పౌరుని ప్రాథమిక హక్కులకు భంగం కలుగకుండా గట్టి రక్షణ ఉంది. అలా ఉండడం వల్లే ఈరోజు దేశంలోనీ అట్టడుగు దళిత మైనారిటీలు, బహుజనులు బీసీలు రక్షణ పొందుతున్నారన్నారు. ఇప్పటికీ చాలా మంది ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన లేదు పాఠశాలల్లో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు రాజ్యాంగ పీఠికలు పొందుపరచాలని దానివల్ల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా పొందుపరిచాలని ఆయన డిమాండ్ చేశారు. ఐనా ఇప్పుడు కూడా కొంత మంది దోపిడీదారులు దేశంలోనీ నూటికి 80 శాతం గల బహుజనులైన యస్సి, యస్టీ, బీసీ, మైనారిటీలకు కొన్ని హక్కులను దూరం చేయడమే కాకుండా రాజ్యాధికారంలో బహుజనులకు సమాన వాట దక్కనీయటం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో 80 శాతం గల బహుజనులకు రాజ్యాధికారం కోసం బహుజనులం కోట్లడుదాం, బారాబర్ రాజ్యాధికారం సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి చంద్రయ్య, కార్యదర్శి మేకల కోటేశ్వర్, ప్రజా పంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి వి ప్రభాకర్, రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లం దేవారాం, ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్, కొండి రామచందర్, సదాక్ ప్రమోద్, నూకల శేఖర్, కిట్టు, గుజ్జటి రాము, రాజేశ్వర్ గౌడ్, సైఫ్, సిఈఓ షైన్ కన్సల్టెన్సీ, ఇస్తకొద్దీన్, ముజాహిద్, రమణ ఎలక్ట్రికల్, కటికె కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర రవీందర్, పారంద స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ అధ్యక్షులు, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి మధు యాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం, ప్రచండ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత విలువైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అందించారన్నారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని నిరూపించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం విముక్తి కోసం ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కూడా హయత్ నగర్ డివిజన్ నందు త్వరలో నిర్వహిస్తామని, హయత్ నగర్ నేషనల్ హైవే 65 రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగించే పరిస్థితి వస్తే మరొకచోట స్థలాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,టిపిసిసి సెక్రటరీ జి.భాస్కర్ యాదవ్, ఎం. బిక్షపతి, కోదండ సురేష్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జి.శ్రీనివాస్ యాదవ్, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ తోపాటు అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఏక్లార గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి విషు పూజ కార్యక్రమం....



**చట్టం మద్నూరు:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గ్రామంలో శంకర్ పటేల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి విషు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప సన్నిధానం నుండి గ్రామంలో గల హనుమాన్ మందిరం వరకు శోభయాత్ర నిర్వహించి అనంతరం సన్నిధానంలో ఘనంగా మెట్ల పూజ నిర్వహించారు. తదనంతరం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీ సొసైటీ చైర్మన్ పండిత్ రావు పటేల్, హనుమంతరావు దేశాయ్,ముంగ్దేవార్ బస్వంత్ రావు, దిలీప్ పటేల్, ఆశోక్ అప్ప,రాయికర్ అశోక్, బాబు గొండ గురు స్వామి, ముదిరాజ్ విట్టల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 14 న దళిత వాడల నుండి మండల కేంద్రంలోని పురవీధుల్లో బ్యాండ్ మేళాలతో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఊరేగింపుగా సాగిన మహిళలు యువకులు ఉత్సాహంతో కోలాటాల నృత్యాలతో ఘనంగా జయంతి వేడుకలను జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మారా కిషోర్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులాలకు మతాలకు అతీతంగా నిర్వహించిన కార్యక్రమంలో పెద్దలు యువకులు మహిళ సోదరీమణులు పాల్గొని విజయవంతం చేశారు.

## గుర్తు తెలియని యువకుడిని కిరాతకంగా హత్య.!

- కత్తులతో పొడిచి, గొంతు కోసి చంపిన దుండగులు
- షాద్‌నగర్‌లో ఘటన... కేసు నమోదు చేసిన పోలీసులు



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ శివారులోని లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలో ఒక యువకుడిని గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. శరీరం మీద పచ్చబొట్లు ఉన్నాయన్న ఆధారంగా అతడు హీరో నందమూరి బాలకృష్ణ వీరాభిమాని అని భావిస్తున్నారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ వద్ద శవమై కనిపించిన యువకుడి పై దాడి హింసాత్మకంగా జరిగినట్టు స్పష్టమవుతోంది. యువకుడిని పొట్టలోకి పొడవడంతో పాటు గొంతు కోసినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న షాద్‌నగర్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.హత్యకు గురైన వ్యక్తి వయసు సుమారు 30 సంవత్సరాలు ఉండొచ్చని అంచనా. అతడి కుడి చేతిపై తెలుగులో "జై బాలయ్య" అనే పచ్చబొట్టు ఉంది. ఎడమచేతిలో దీర్ఘచతురస్ర టాటూ, ఎడమచెవిపై నల్ల స్టడ్, మెడలో వెంకటేశ్వర స్వామి లాకెట్, అలాగే పసుపుఎరుపు రంగుల దారం ధరించి ఉన్నాడు. నలుపు రంగు కార్గో ప్యాంటు, ముదురు నీలం రంగు షర్ట్, తెల్లరంగు లైనింగ్ టీషర్ట్ వేసుకున్నాడు. షాద్‌నగర్ సీఐ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, అనుమానితుల గుర్తింపు కోసం స్థానిక సీసీ టీవీ ఫుటేజ్, మిస్సింగ్ పర్సన్స్ రిపోర్టులపై దృష్టి పెట్టామని తెలిపారు. హత్యకు గురైన వ్యక్తి స్వస్థలం ఎక్కడ? అతనిని ఎవరు, ఎందుకు హత్య చేశారు? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తామని తెలిపారు.ఎవరైనా హత్యకు గురైన యువకుడిని గుర్తుపడితే వెంటనే షాద్‌నగర్ పోలీసులకు సమాచారం ఈ ఫోన్ నెంబర్లకు 9440795741 / 8712568282 అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి

**చట్టం బీర్కూర్:** బీర్కూరు మండల కేంద్రంతో పాటు సంబాపూర్, మల్లాపూర్ అన్నారం చిన్ చెల్లి కిష్టాపూర్ దామరంచ బరంగేడుగి గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంబపూర్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ఏ మ్మార్పీస్ నాయకులు బంగారు రవి మాట్లాడుతూ దేశం లోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక, న్యాయం, రాజకీయ రంగాల్లో సమ న్యాయం ఉండాలని ఆకాంక్షకించి భవితరాల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టు కొని అతి పెద్ద రాజ్యాగని రచించిన నా డా. బి. ఆర్ అంబేద్కర్ మహనీయులు గా వారి బాటలో మన పిల్లలు కూడా చదువు చదివించాలని మనవిచేస్తున్నాము ఈ కార్యక్రమం లో వినోద్, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రకాష్, వినయ్, తదితరులు ఉన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్......



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్ సోమవారం రోజు జుక్కల్ హెడ్ క్వార్టర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగ వికసించడంలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తో పాటు మాజీ శాసనసభ్యులు అరుణ తార మరియు మాజీ ఎమ్మెల్యే ఎస్ గంగారాం, ప్రశాంత్ పటేల్, శివాజీ పటేల్, మాజీ జెడ్పిటిసి మాధవరావు దేశాయ్, సీనియర్ నాయకుడు బాలాజీ పటేల్ ,చంద్రకాంత్ , బిజెపి సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



**చట్టం గంగరాం:** ఈ రోజు గంగారం మండల కేంద్రములో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు MRPS మండల కమిటీ మరియు తుడుం దెబ్బ మండల.రాష్ట్ర కమిటీ వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి పీసా గ్రామ కమిటీ సభ్యులు పర్షాక వీరాస్వామి జేజ్జరీ బాలయ్య గ్రాడ్యుయేట్ కమిటీ సభ్యులు సిద్దాబోయినా ఆనందు Mrps గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ కార్యదర్శి దార వెంకటేష్ మాదిగ కోశాధికారి ప్రసాద్ మాదిగ కిరణ్ మాదిగ బాలయ్య మోకాళ్ళ ప్రశాంత్ రాజు. బీసీ సంఘం నాయకులు విడుకుడి వెంకన్న కాసుల వేణు.మాంతోజు చారి విష్ణు.తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి..



**చట్టం రామగుండం :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో ఆర్ఎఫ్ సిఎల్ సైట్ ఇన్చార్జ్, సిజిఎం ఉదయ్ రాజహంస అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉదయ్ రాజహంస మాట్లాడుతూ.... అంబేద్కర్ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల హక్కుల పోరాటం కోసం కృషి చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ సిఎల్ అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## గ్రేటర్ ఎన్నికల్లో గెలుపే మా లక్ష్యం




**చట్టం, వనస్థలిపురం :** కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కే.జీ.ఎఫ్) ఆధ్వర్యంలో మన్సూరాబాద్ ఎం. ఈ. రెడ్డి ఫంక్షన్ హాల్ లో మనతో మనం పేరుతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కే జి ఎఫ్ ఫౌండర్ అండ్ చైర్మన్ జెట్టి కుసుమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ లో అత్యధికంగా కార్పొరేటర్లను గెలిపించుకునే విధంగా మా సమావేశం తీర్మానం చేసిందని, దానికి అనుగుణంగా కమ్మ సామాజిక వర్గం నుండి హైదరాబాద్ మేయర్ గా గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వనస్థలిపురం కమ్మ సామాజిక వర్గం నాయకులు కేజీఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీఐ జిల్లా కన్వీనర్ తీవ్ర గాయాలు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్ కు ఆదివారం సాయంత్రం సుమారు 5 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగిందని, కాటారం ఆర్టీఐ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ చరవాయిన్ ద్వారా పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు ఆరోగ్యరీత్యా మాజీ సర్పంచ్, ప్రభాకర్ రెడ్డి పెంతల రాజేందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మాదం, సురేష్ తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటకు వెళ్లి బైక్ పై వస్తున్న భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి వద్ద రోడ్డుకు ప్రక్కనుంచి మరో బైక్ వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఇద్దరికి గాయాలు అయ్యాయి. చికిత్స కోసం వెంకటేశ్వర్లు జమ్మికుంట లోని దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వెళ్లి వైద్యం పొందారు. ఈ రోజు హాస్పిటల్ నుంచి డిచార్జ్ అయ్యారు. ప్రస్తుతం స్వగ్రామంలో ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం




**చట్టం /పరకాల:** పరకాల మండలంలోని నాగారం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్తా రాజ భద్రయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్, ఈ కార్యక్రమ కన్వీనర్ కొమ్మిడి మహేందర్ రెడ్డి, కార్యక్రమ కో కన్వీనర్లు దుమల నగేష్. కునూరు విరస్వామి, జనరల్ సెక్రటరీ జంగిలి రాజేందర్ రావు, కోశాధికారి ఎదునూరి లింగయ్య, నాయకులు గుండబోయిన నర్సయ్య, పుచ్చకాయల మల్లారెడ్డి, బీజేవైఎం నాయకులు సాయి కుమార్, బూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, భిక్షపతి, గొట్టే మొగిలి, పైడిపెల్లి మాజీ సర్పంచ్ సురేష్, పోచారం బూత్ అధ్యక్షులు గంపల పెళ్ళి రాజు, లక్ష్మిపురం బూత్ అధ్యక్షులు సంపత్. పాల్గొన్నారు.

## బడుగులకు స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత అంబేద్కర్



**చట్టం నేరడిగొండ :** తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని నేరడిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల అధ్యక్షులు ఆడే వసంత్, జిల్లా సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి యువ నాయకులు సద్దాం, లఖన్, మనోజ్, ముక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**చట్టం /పరకాల :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల మండలం నాగారం గ్రామంలో డి ఆర్ డి ఏ మరియు ఎస్ ఈ ఆర్ పి పౌర సరఫరాల శాఖ& ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారుధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

## ఎన్టీపిసి లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**చట్టం రామగుండం :** రామగుండంలోని పీటీఎస్‌లోని అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం (ఓ&ఎం) అలోక్ కుమార్ త్రిపాఠి హాజరయ్యారు. త్రిపాఠి తన ప్రసంగంలో డాక్టర్ అంబేద్కర్ యొక్క సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం యొక్క దార్శనికతను అనుసరించాల్సిన అవసరాన్ని చెప్పారు. భారతదేశం అవరోధ రహిత, ప్రగతిశీల భవిష్యత్తు వైపు పయనిస్తున్నప్పుడు, డాక్టర్ అంబేద్కర్ వంటి దార్శనికులకు నిజమైన నివాళి సామూహిక సహకారం ద్వారా వారి కలలను వాస్తవంగా మార్చడమేనని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్‌బిసి నాయకుడు, బాబర్ సలీమ్ పాషా కూడా సభను ఉద్దేశించి ప్రసంగించారు, బాబా సాహెబ్ యొక్క ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి ఐక్యత, సోదరభావం కోసం పిలుపుని ప్రతిధ్వనించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేయడంలో డాక్టర్ అంబేద్కర్ యొక్క కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు.

# లింగంపేట్ లో ఫ్లెక్సీ తొలగింపుతో మొదలైన వివాదం

- **పలువురు దళిత సంఘాల నాయకుల అరెస్టు**
- **పోలీసుల తీరుపై భగ్గుమన్న దళిత సంఘాలు**
- **ధర్నాకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సురేందర్**



**చట్టం న్యూస్ లింగంపేట్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల అంబేద్కర్ సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ తొలగింపు వివాధం చిలికి చిలికి గాలి వానలా దుమారం లేపింది వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం సభ్యులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అందులో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎమ్మెల్సీ కవిత ఫోటోలు ఫ్లెక్సీలుగా ఉండడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్కడికి చేరుకొని ఫ్లెక్సీలో మాజి ఎమ్మెల్యే సురేందర్ మెడలో పార్టీ కండువా ఉన్న ఫోటో ఉండడంతో దళిత సంఘం నాయకుల మెడలో పార్టీ కండువ ఉండడంతో కార్యదర్శి సంఘ నాయకులకు పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఉండవద్దని ఆయన వారికి సూచించారు. వారు ఫ్లెక్సీలో తప్పేముందని తొలగించమని కార్యదర్శి కి కరాకండిగా తేల్చి చెప్పారు. దీంతో కార్యదర్శి లింగంపేట్ ఎస్సై కి సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై వెంకట్రావ్ అంబేద్కర్ సంఘ నాయకులతో మాట్లాడారు అయినా వివాదం సద్దుమనగకపోవడంతో ఎల్లారెడ్డి సిఐ కి ఆయన సమాచారం. అందించాడు దీంతో ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ గ్రామపంచాయతీ సిబ్బందితో ఫ్లెక్సీని తొలగించారు. ఫ్లెక్సీ తొలగింపుతోనే చిలికి చిలికి గాలి వానల మారింది. ఫ్లెక్సీ ని తొలగించవద్దని అంబేద్కర్ సంఘం నాయకులు మాజీ ఎంపీపీ ముదాం సాయిలు సిఐకి వివరించారు. ఫ్లెక్సీలు వద్దు కేవలం కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సిఐ అంబేద్కర్ సంఘ నాయకులకు సూచించారు. ఇరువురి మధ్య పరస్పరం మాట మాట తలెత్తడంతో సీఐ రవీందర్ నాయక్ ఇక్కడ ఫ్లెక్సీ ఉండొద్దని సంఘం నాయకులకు ఆదేశించారు. తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇక్కడ ఫ్లెక్సీలు ఉండవద్దు మీరు అసభ్య పదజాలంతో సంఘ సభ్యులను దూషించడంతో సంఘ సభ్యులు సిఐ తిరుపట్ల మండిపడ్డారు వెంటనే ధర్నాకు దిగారు. సిఐ దళిత నాయకులను కించపరిచారని అంబేద్కర్ సంఘం నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకోకు చేపట్టారు. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి సిఐ డౌన్ డౌన్ అంటూ వ్యతిరేకంగా దళిత సంఘం నాయకులు నినాదాలు చేశారు. ఉదయం 10:30కు ప్రారంభమైన ధర్నా రాస్తారోకో గంటల తరబడి చేయడంతో పెద్ద ఎత్తున జనాలు అక్కడికి చేరుకున్నారు. పరిస్థితి విషమించడంతో ఆందోళన ధర్నా రాస్తారోక ఉదృతం కావడంతో ఎల్లారెడ్డి సిఐ, నాగిరెడ్డిపేట్ గాంధారి, తాడ్వాయి, సదాశివనగర్, ఎల్లారెడ్డి,పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ఐలను సిబ్బందిని ఇక్కడికి పిలిపించుకున్నారు.

**దళిత నాయకుల అరెస్టు భగ్గుమన్న దళిత సంఘాలు**

ధర్నా చేస్తున్న దళిత నాయకులను పోలీస్ సిబ్బంది సహకారంతో ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ వాహనాల్లో ధర్నాలో కూర్చున్న నాయకులను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి వాహనాల్లో వివిధ పోలీస్ స్టేషన్లో తరలించారు. మాజీ ఎంపీపీ ముదాం సాయిలు భూపతి పాటు మరో ఇద్దరు నాయకులను పోలీస్ స్టేషన్లో తరలించారు తరలించే క్రమంలోని దళిత నాయకులు పోలీసు వాహనాలకు అడ్డు పడడంతో పరిస్థితి తీవ్ర స్థాయికి చేరింది. పోలీసు వాహనాన్ని వెంబడించారు పోలీసు వాహనంపై దాడికి దళిత నాయకులు ప్రయత్నించారు. అయినా దళిత నాయకులను నుండి తప్పించుకొని డ్రైవర్ చాక చాక్యంగా వారిని ఎల్లారెడ్డి లింగంపేట్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. దీంతో ధర్నా తీవ్ర స్థాయికి చేరింది అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని సిఐ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఏజెంట్గా పనిచేస్తున్నాడని వారు మండిపడ్డారు అరెస్ట్ వారిని విడుదల చేయాలని వెంటనే సి ఐ దళితులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితి గంట గంటకు మారడంతో ఎక్కడి వాహనాలు కిలోమీటర్ల పొడున వాహనాలు నిలిచిపోయాయి. అయినప్పటికిని పరిస్థితి అదుపు తప్పిపోయింది. కామారెడ్డి సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఎల్లారెడ్డి సిఐ తరపున అక్కడికి చేరుకొని దళిత సంఘం నాయకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎల్లారెడ్డి సీఐ తరపున క్షమాపణ చెప్పారు. అయినప్పటికిని దళిత సంఘం నాయకులు వినిపించుకోలేదు స్వయంగా సిఐ వచ్చి క్షమాపణ చెప్పాలని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో బాన్సువాడ డిఎస్పి సత్యనారాయణ కామారెడ్డి సిఐ చంద్రశేఖర రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులకు నచ్చచెప్పారు అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన దళిత సంఘాలు ఇతర మండలాలు చెందిన దళిత నాయకులు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలివచ్చారు.

**ధర్నాకు మద్దతు పలికిన మాజీ ఎమ్మెల్యే**

తమ నాయకులను అరెస్టు చేసి పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని క్షమాపణ చెప్పాలని దళిత సంఘం నాయకులు మండల కేంద్రమైన అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ధర్నాకు ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ మద్దతు పలికి ధర్నాలో కూర్చున్నారు. మండలంలోని ఆయా మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు దళిత నాయకులు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చి సంఘీభావం తెలిప మద్దతు పలికి ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాలు మారిన పార్టీలు మారిన పోలీసులు మాత్రం తమ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. పోలీసులు తొందరపాటు చర్యల వల్ల ఈ పరిస్థితి నెలకొందన్నారు. మాజీ శాసనసభ్యులు జజాల సురేందర్ తో డిఎస్పి సత్య నారాయణ మంతనాలు జరిపి నచ్చ చెప్పారు. అరెస్టు చేసిన నాయకులను ధర్నా వద్దకు తీసుకువచ్చారు. ఎల్లారెడ్డి సిఐ తరపున బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ ధర్నా చేస్తున్న దళిత సంఘం నాయకులతో మాట్లాడి క్షమాపణ పత్రాన్ని రాతపూర్వకంగా వ్రాయించి అంబేద్కర్ సంఘం నాయకులకు అందజేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు విరమించారు. ఎల్లారెడ్డి సీఐ మీద చర్య తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు బాన్సువాడ డిఎస్పీ సత్యనారాయణ సూచించారు. ఆయన మీద ఫిర్యాదు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు.

**స్తంభించిన రాకపోకలు ప్రయాణికులు ఇబ్బందులు**

అంబేద్కర్ సంఘం సభ్యులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు ఎండలు తీవ్రం కావడంతో ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్లేవారు గంటలు తరబడి అక్కడే వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఉదయం 10. 30 గంటలకు ప్రారంభమైన ధర్నా 3 గంటలకు ముగిసియడంతో ఐదు గంటలపాటు ధర్నా రాస్తారోకో చేపట్టడంతో ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు, ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచి పోవడంతో ప్రయాణికులు చేసేదేమీ లేక వాహనాల్లో ఉండి పోయారు కార్లను ఇతర ప్రాంతాల నుంచి ఇతర దారి నుంచి పోలీసులు మళ్లించారు బస్సులను లారీలను మళ్లించలేకపోయారు. లింగంపేట్ కు భారీగా పోలీసుల మోహరింపు దళిత సంఘాలు ధర్నా చేపట్టడంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ఐలు అక్కడికి చేరుకున్నారు. ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్. సదాశినగర్ ఎస్ఐ రంజిత్, గాంధరి ఎస్సై ఆంజనేయులు, తడ్వాయి ఎస్సై రాజేశ్వరరావు, లింగంపేట ఎస్సై వెంకట్రావు తో పాటు జిల్లా కేంద్రం నుంచి స్పెషల్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు.

## ఆర్ యు వి పథకంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- **అంబేద్కర్ ఆ శయాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**
- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 34వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. అయితే ఆర్థికంగా వెనుకబడిన దళిత గిరిజన జర్నలిస్టులకు ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సహాయం అందించే విధంగా రాజీవ్ యువ వికాస్ పథకంలో ప్రత్యేకంగా పథకాలను కేటాయించి రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులు రాజకీయాలు ఇతర సమస్యల పై వార్తలు రాస్తున్నప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళిత గిరిజనులకు అందించే విధంగా వార్తలు రాయాలని, దళితులు గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ముందుకు సాగుతాయని అన్నారు. ప్రతి ఒక్క దళిత గిరిజన జర్నలిస్టు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం మూకు నాయక్ పత్రిక స్థాపించి ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి చైతన్యం చేశారని, అదేవిధంగా దళిత గిరిజన జర్నలిస్టులు కూడా ఏ పత్రికలు ఛానల్లో పని చేసినప్పటికీ దళిత గిరిజనుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరేసే విధంగా వార్తలు రాసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిలకర రమేష్, జిల్లా నాయకులు సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రాగ మల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బాబా సాహెబ్



**చట్టం మెదక్ జిల్లా ప్రతినిధి :** రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకింతం చేశారని ఆయన కొనియాడారు. అనంతరం మెదక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డా. భీంరావ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్ళడంలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, హరిత, జ్యోతి క్రిష్ణ, దాయర రవి, రాగి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రమేశ్ గౌడ్, మంగ మోహన్ గౌడ్, గూడూరి అరవింద్, గాడి రమేశ్, ఉమర్, నాగరాజు, యండి సూఫి, గూడూరి క్రిష్ణ, లల్లూ, ముజాంబిల్, సలీంలతో పాటు పాల్గోన్నారు.

## అంబేద్కర్ అందరివాడు ఆయన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి



**చట్టం, బైంసా :** ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ సోమవారం ప్రపంచ పితామహుడు భారతరత్న డాక్టరు బి.ఆర్.అంబేద్కర్జయంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దళిత బంధువులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు

## హైటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం / పరకాల :** పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన హైటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్ ను ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మహనీయుడికి యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘన నివాళి...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** నేటికీ కుల,మత దాడులు, వివక్షత భారతదేశంలో జరుగుతున్నాయి అంటే ఇంకా మనం అంబేద్కర్ గారి ఆశయాలను సాధించలేదని అర్థం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త సంఘసంస్కర్త ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు మాట్లాడుతూ ఒక వైపు రేపటి భారత దేశ పౌరులను నేడు ప్రభుత్వ హాస్టలల్లో కూర్చున్న చోటే విద్యను బోధించి అక్కడే రాత్రి పూట కూడా పడుకోబెడుతున్నారు. వారు ఉంటున్న హాస్టల్లలోనే వారికి రక్షణ లేక కుక్కలతో, పాములతో, దాడులకు గురవుతున్నారు. వారికి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందజేయాల్సింది పోయి కమిషన్లకు కక్కుతి పడి అధికారులు నాసిరకం కూరగాయలను, భోజనాన్ని విద్యార్థులకు పెడుతున్నారు. ఇన్ని రకాల అసమానతలు, వివక్షలు ఉన్నప్పటికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు ఏ విధంగా అంబేద్కర్ కి నిజమైన నివాళులు అర్పిస్తాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, అధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించుకుని రేపటి పౌరులు అయిన నేటి బాలలకు మంచి విద్యను అందించడంలో, రేపటి సమాజానికి ఎంతోమంది అంబేద్కర్ లాంటి గొప్ప వారిని అందించడం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిద్దిపేట జిల్లా అధికారులు నిర్వహించిన అధికారిక అంబేద్కర్ జయంతి సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, జిల్లా నాయకులు వినయ్, మహేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్




**చట్టం:** పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట యందు అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారంనిర్వహించిన డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, చిన్నతనం నుంచి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్



**చట్టం /పరకాల :** వరంగల్ మహానగర పాలన సంస్థ 16వ డివిజన్ ధర్మారంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో స్థానిక 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ సమ సమాజం కోసం పరితపించారని, సమాజంలోని అన్ని రంగాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా హక్కులను ,రాజకీయ ఆర్థిక అవకాశాలను అందించారు, అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరికీ చెందినవాడు అంబేద్కర్ అని అన్నారు.

